నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
15 మార్చి
2025
పేజీలు 8

# గుంటూరు పల్నాడు

## పల్నాడు లో విధ్వంసం సృష్టించింది వైకాపా కాదా?



3 లో

మానవత్వ విలువలని మంటగలిపి ఎంతోమందిని వికలాంగుల్ని చేశారు.. మీ అరాచకాలకు అడ్డొస్తే నిలువునా ప్రాణాలు తీశారు. ఆస్తులు ధ్వంసం చేశారు.. మహిళలని చూడకుండా అఘాయిత్యాలకు పాల్పడ్డారు..11 మంది తెదేపా కార్యకర్తలను హతమార్చి ఆ కుటుంబాల్లో గుండె కోత రగిలించారు. పిన్నెల్లిలో బాంబులు మీరు పెట్టలేదా! 8 మంది చిన్నారులు అక్రమ మైనింగ్ గోతుల్లో పడి ప్రాణాలు కోల్పోవడానికి మీరు కాదా కారణం? ఇప్పుడు దయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడటానికి సిగ్గు లేదా? 40 మంది కాళ్లు, చేతులు విరిచేశారు.. యదేచ్ఛగా భూములు ఆక్రమించుకున్నారు. ప్రజల భూములు ఆక్రమించుకొని బ్యాంకులో పెట్టి రుణాలు తెచ్చుకున్నాడు.. ఇలా చెప్పుకుంటూ పోతే కొల్లల అరాచకాలు జరిగాయి అంటూ వైకాపా నేతలపై గురజాల శాసనసభ్యుడు య రపతినేని శ్రీనివాసరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 11 సీట్లు ఇచ్చినా మీ అహం, బలుపు తగ్గలేదు. పిన్నెల్లి లో బాంబులు ఎవరు పెట్టారు. అన్నీ తేలుస్తాం.. ప్రజా కోర్టులో మీ బండారం బయటపెడతాం అంటూ యరపతినేని వైకాపా తీరు, మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్వర్ రెడ్డి వ్యవహరించిన తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఒక దశలో మీ హయాంలో జరిగిన అరాచకాలు, అక్రమాలు, మహిళలపై జరిగిన దాడులు, భూ ఆక్రమణలు, దందాలు, పిన్నెల్లి లో బాంబులు పెట్టి విధ్వంసం చేయ తలపెట్టిన మారణ హెూమాలపై మీరు చర్చకు సిద్ధమా !అంటూ మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్వర్ రెడ్డి కి గురజాల ఎమ్మెల్యే యరపతినేని. శ్రీనివాసరావు శుక్రవారం గట్టిగా సవాల్ విసిరారు..

- దాచేపల్లి, మేజర్ న్యూస్



## అంగరంగ వైభవంగా
## శ్రీలక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం

**రథోత్సవంలో పాల్గొన్న కేంద్రమంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి రథోత్సవంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శుక్రవారం పాల్గొన్నారు. ముందుగా దేవాలయంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్లను దర్శించుకున్న పెమ్మసాని ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకుల చేతుల మీదుగా తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మిగతా 3వ పేజీలో

## నేడు ఘనంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తుళ్ళూరు మండలం వెంకటపాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మార్చి 15వ తేదీన జరిగే లోక కళ్యాణార్థం శ్రీనివాస కళ్యాణోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపధ్యంలో అక్కడి ఏర్పాట్లను శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జె

### ముస్తాబైన వెంకటపాలెం

శ్యామలరావు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, ,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ పోవార్ స్వప్నిల్ జగన్నాథ్, ముఖ్యమంత్రి భద్రత సిబ్బందితో కలిసి పరిశీలించారు. దేవస్థానం ఆవరణలో శ్రీనివాస కళ్యాణోత్సవం నిర్వహించే సభా వేదిక వద్ద గ్యాలరీలు క్యూలైన్ల ఏర్పాట్లు, భక్తులకు ప్రసాద వితరణ కేంద్రం వద్ద ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, బందోబస్తు తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, ఆర్టీసీ ఆర్ఎం రవికాంత్, పిడి డిఆర్డిఏ టి.వి.విజయలక్ష్మి, డిఎస్ఓ కోమలి పద్మ, డిఎంఅండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి సాయి కుమార్, రవాణా శాఖ అధికారులు, సంబంధిత శాఖల ప్రభుత్వ అధికారులు, తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఎక్స్ మాణిక్యవేలుకు కన్నీటి వీడ్కోలు

- శోకసంద్రంలో అభిమానులు, సిబ్బంది
- జోహార్ అన్నాజి అంటూ కొనసాగిన అంతిమయాత్ర
- పలువురు రాజకీయ నేతలు, అభిమానులు సంతాపం



**గుంటూరు, మేజర్ న్యూస్**

సేవా రత్న , విద్యాదాత , అన్నదాత స్ఫూర్తిదాత, ట్రిపుల్ ఎక్స్ సోప్స్ అధినేత అరుణాచలం మాణిక్యవేల్ మరణం తీరని లోటని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. శుక్రవారం అరండాల్ పేటలోని అయన నివాసంలో మాణిక్యవేల్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కష్టపడటం ఒక్కటే విజయానికి దారి అని తన జీవితం ద్వారా నిరూపించిన స్ఫూర్తిదాత మాణిక్యవేల్ అంటూ కొనియాడారు. తన సంపాదనలో అధికభాగాన్ని కార్మికులకు , సమాజానికి , దైవ చింతనకు కేటాయించిన మహామనిషి మాణిక్యవేల్ అని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. మాణిక్య వేల్ తమిళనాడు నుండి గుంటూరు వచ్చి చిన్నగా వ్యాపారం ప్రారంభించి అంచెలు అంచెలుగా ఎదిగి పెద్ద సంస్థను స్థాపించి గుంటూరులో వేలాదిమందికి ఉపాధిని కల్పించిన గొప్ప వ్యక్తీ మాణిక్య వేల్ అని, ఆధ్యాత్మిక, సామజిక సేవా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున విరాళాలు అందించిన మాణిక్య వెల్ లాంటి వ్యక్తీ మృతి తీరని లోటని ఆయన పవిత్ర మిగతా 3వ పేజీలో

## ఆస్తి పన్నుచెల్లించని 11 సంస్థల సీజ్

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరునగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** ఆస్తి పన్ను చెల్లింపునకు ఎటువంటి గడువు లేదని, ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీ కూడా లేనందున బకాయిదారు లందరూ వెంటనే చెల్లించాలని, లేకుంటే వారి ఆస్తుల సీజ్ తప్పదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో అభివృద్ధి పనులకు పన్నుల వసూళ్లు ఎంతో కీలకమని, బకాయిదారులు పన్నులు చెల్లించకుంటే నగర అభివృద్ధిపై ప్రభావం ఉంటుందన్నారు. ఇప్పటికే పన్ను చెల్లింపుపై ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం, డిమాండ్ నోటీసుల పంపిణీ చేశామన్నారు. అయినప్పటికీ కొందరు మొండి బకాయిదారులు ఏళ్ల తరబడి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యంగా ఉంటున్నారని, అటువంటి వారి ఆస్తులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. 2021 నుండి పన్ను చెల్లించని బుడంపాడులోని జివిఆర్ అండ్ ఎస్ ఇంజినీరింగ్ కాలేజి (రూ.27,44,695), శ్రీనివాసరావుతోటలోని రుచి గ్రాండ్ (20,69,54), రెడ్డి కాలేజీ (24,20,873), ప్రభాకరరెడ్డి చిల్లీస్ 3,26,534, లక్ష్మీశెట్టి రమణమ్మ షాప్ 8,84,737, విష్ణు ప్రియ కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్ 80 (రూ. 77,631), లిబర్టీ థియేటర్ (21,59,886), అరండల్ పేటలోని చలపతిరావు షాప్ (32,25,528), గోరంట్లలోని జనని హెూమ్స్ (5,99,000), బ్రాడీపేట 3,4వ లైన్ ల్లోని 2 కమర్షియల్ కాంప్లెక్స్ లను సీజ్ చేశామని తెలిపారు. అలాగే పన్ను చెల్లించని 162 నివాసాలకు ట్యాప్ కనెక్షన్ తొలగించామని తెలిపారు. పన్ను చెల్లించని వారి అస్తుల సీజ్, ట్యాప్ ల తొలగింపు కొనసాగుతుందని, పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## టిడ్కో ఇళ్లకు తాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు

**అధికారులను ఆదేశించిన నగర కమిషనర్**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని టిడ్కో ఇళ్ల సముదాయాల్లో నివాసం ఉంటున్న వారికి త్రాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ అడవితక్కెళ్ల పాడులోని టిడ్కో గృహ సముదాయాలను జిఎంసి, టిడ్కో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి, మౌలిక వసతులపై ప్రజల తెలిపిన సమస్యలను తెలుసుకొని, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అడవితక్కెళ్లపాడులోని టిడ్కోఇళ్లల్లో షుమారు 13 వందల కుటుంబాలు నివాసం ఉంటున్నారని, సదరు ప్రాంతంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తక్షణం త్రాగునీటి సమస్య తీరేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. అలాగే పారిశుధ్య సమస్యలపై కూడా ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు అందుతున్నాయని, సదరు ప్రాంతంలో ప్రత్యేకంగా డ్రైవ్ చేపట్టి శుభ్రం చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, టిడ్కో ఎస్ఈ ఉమామహేశ్వరశాస్త్రి, కార్పొరేటర్ బి.స్మిత పద్మజ, డిఈఈలు శ్రీనివాస్, సేతుబాబు, ఎస్ఎస్ సోమశేఖర్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మల్లమాంబ జయంతి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలాపురం వెంకయ్య నాయకత్వంలో ఐలాపురం భాస్కర్ శ్రీనివాస్ సారథ్యంలో గుంటూరు జిల్లా కమిటీ ప్రత్తిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు తుమ్మలపాలెం గ్రామంలో కవయిత్రి మల్లమాంబ 585వ జయంతి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఐలాపురం భాస్కర్ శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని రాష్ట్రంలోని కుమ్మర శాలివాహలంతా ఐక్యతగా ఉండి ముందుకు సాగాలని కోరారు అదే విధంగా జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కొని ఆడారు కుమ్మర శాలివాహన సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు ఇందుర్తి శివ న్నారాయణ మాట్లాడుతూ సంఘీయులకు ఏ సమస్య వచ్చును జిల్లాలో ముందుండి పోరాడుతామని చెప్పారు అదే విధంగా మండల అధ్యక్షులు నిజాంపట్నం నాగబాబు అధ్యక్షత వహించగా జిల్లా కమిటీ సభ్యులు హాజరైనారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా యువజన అధ్యక్షులు మామిళ్ళపల్లి సుబ్బారావు పల్నాడు జిల్లా అధ్యక్షులు పార్లెళ్ళ రమేష్ గుంటూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనగందుల పూర్ణచంద్రరావు గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ఆకారపు అంకమ్మరావు అదేవిధంగా యువజన కమిటీ నాయకులు కొండూరు వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ఎల్లటూరి రవీంద్ర కొండపల్లి పూర్ణచందు కందుకూరి సుబ్బారావు జిల్లా కమిటీ సభ్యులు మద్దికుంట శ్రీనివాసరావు వరికల్లు సుధాలక్ష్మి దుడికి మహేశ్వరి ఆదిలక్ష్మి వెల్లటూరి లక్ష్మి శాలివాహన సంగీలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజాసంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం





- **ఉగాది తర్వాత మొదటి విడతగా 5వేల మందికి ఇళ్ల పట్టాలు!**
- **స్వర్ణకారులను ఆదుకుంటాం**
- **మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం**
- **యర్రబాలెంలో శ్రీ భగవాన్ మహవీర్ గోశాలను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**

**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించామని, 100 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలో ఆధునీకరించిన శ్రీ భగవాన్ మహవీర్ గోశాలను, నూతన సముదాయాలను మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లు శుక్రవారం ప్రారంభించారు. శ్రీ భగవాన్ మహవీర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాలమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. జైన్ సోదరులు యర్రబాలెం గ్రామంలో గత 25 ఏళ్లుగా గోశాల నిర్వహిస్తున్నారు. రెండు ఆవులతో మొదలైన గోశాల 450 ఆవులకు చేరింది. వారికి అండగా నిలబడేందుకు, వారిని ప్రోత్సహించేందుకు, వారు చేస్తున్న మంచి కార్యక్రమాలను చూసేందుకు నేను, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇక్కడకు రావడం జరిగింది. జైన్ సోదరులు చేస్తున్న కార్యక్రమాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మంగళగిరిలో ఆవులన్నీ రోడ్లపై తిరిగే పరిస్థితి. దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయి. ఓ వైపు శ్రీ భగవాన్ మహవీర్ గోశాల, మరోవైపు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కూడా గోశాలను తిరిగి ప్రారంభించడం జరిగింది. మంగళగిరి పట్టణంలో ఆవులు వీధుల్లో తిరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. గోశాలలు పెడితే బాగుంటుందనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.

**మంగళగిరిలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించాం**

మంగళగిరి నియోజవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల సమయంలో కోరాను. అప్పుడే అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మంగళగిరిలో నాకు మెజార్టీ ఇవ్వడం జరిగింది. రాష్ట్రస్థాయిలో మూడో అత్యధిక మెజార్టీ సాధించాను. ప్రజలు నన్ను దీవించారు. నా గౌరవం నిలబెట్టారు. వారికి నేను రుణపడి ఉంటాను. మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది.

**మొదటి విడతలో 5వేల మందికి ఇళ్ల పట్టాలు అందిస్తాం**

ప్రభుత్వ, కొండ పోరంబోకు, చెరువు, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి ఇంటిపట్టాల కోసం ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. నిన్న గురువారం మొదటి పట్టా ఇప్పటంలో జనరేట్ అయింది. మొదటి విడతలో సుమారుగా 5వేల మందికి ఉగాది తర్వాత ఇళ్ల పట్టాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. రెండో విడత, మూడో విడతలో మిగిలిన ఇళ్ల పట్టాలు అందిస్తాం. కాలువలు, అటవీ భూముల్లో ఇళ్ల పట్టాలకు కొంత సమయం పడుతుందని ఆనాడే చెప్పాను. కేంద్రమంత్రి పెమ్మసాని సహకారంతో రైల్వే మంత్రి గారిని కలిసి రైల్వే భూములు క్రమబద్ధీకరించాలని కోరినప్పుడు సానుకూలంగా స్పందించారు. ఇందుకు పెమ్మసాని గారి కృషి ఎంతో ఉంది. నిడమర్రు గేటువద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి విషయంలో కూడా పెమ్మసాని గారు చొరవ తీసుకున్నారు. త్వరలో పనులు ప్రారంభించబోతున్నాం. ఇళ్ల పట్టాల విషయంలో మహానాడు ప్రాంతంలో రీటైనింగ్ వాల్ నిర్మించాలని ప్రజలు కోరారు. ఇప్పటికే నిధులు కేటాయించాం. డిజైన్ పనులు జరుగుతున్నాయి. 4 లైన్ల రోడ్డు కూడా నిర్మిస్తాం.

**నియోజకవర్గంలో 100 అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం**

పార్క్ లు, చెరువులు, స్మశానాలు, కమ్యూనిటీ భవనాలు, రైతు బజార్లు, బీసీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి.. ఇలా దాదాపు 100 అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అన్ని డిజైన్లు పూర్తయ్యాయి. టెండర్ దశకు వచ్చాయి. ఏప్రిల్, మే మాసంలో పూర్తిచేసి భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్ పైప్ లైన్, గ్యాస్, పవర్ కూడా ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఏపీలో ఎన్నడూ జరగనివిధంగా పనులు చేస్తాం.

**స్వర్ణకారులను ఆదుకుంటాం**

మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటుచేస్తాం. భూములు కూడా పరిశీలించడం జరిగింది. డిజైన్ వర్క్ జరుగుతోంది. స్వర్ణకారులను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. వారికోసం కార్పోరేషన్ ఏర్పాటుచేశాం. ఈ బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించడం జరిగింది. స్వర్ణకారులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. పట్టాలు అందించిన తర్వాత ఇళ్లు లేని వారికి జీప్లస్-3 విధానంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని చంద్రబాబు గారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కేంద్రంలో మోడీ, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రి గారు, ఉపముఖ్యమంత్రి పవనన్న, నేను కలిసికట్టుగా మంగళగిరి అభివృద్ధి కోసం కష్టపడతాం. ప్రజలకు ఇచ్చిన హామీలను పద్ధతిప్రకారం నెరవేరుస్తాం. ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్న చోట సొంత నిధులు ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోంది.

**మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం**

మంగళగిరిలో ట్రాఫిక్ సమస్యను 8 నుంచి 12 నెలల్లో పరిష్కరిస్తాం. సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తిచేసిన తర్వాత ఈ-11, ఈ-13, వెస్ట్రన్ బైపాస్ ను జాతీయ రహదారికి అనుసంధానిస్తాం. సీతానగరంలో రీటైనింగ్ వాల్, 4లైన్ల రోడ్డు నిర్మిస్తాం. కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ట్రాఫిక్ మేనేజ్ మెంట్ డిజైన్ రూపొందిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ ప్రసాదం కార్యక్రమం కింద మంగళగిరిలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలను అభివృద్ధి చేస్తాం. మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వారణాసిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తాం. ప్రస్తుతం ప్రణాళిక దశలో ఉన్నాం. రోడ్లు, వసతి సౌకర్యం కల్పించడంతో పాటు ఆడిటోరియం నిర్మిస్తాం.

**కక్షసాధింపులు ఉండవు**

కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపులకు పాల్పడటం లేదు. చట్టాలను ఉల్లంఘించిన వారిపైనే చర్యలు తీసుకుంటాం. తప్పుచేసిన వారిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. వీసీల నియామకంలో పారదర్శకంగా వ్యవహరించాం. గతంలో తప్పుచేసిన వీసీలను వదిలిపెట్టం. గత వైసీపీ ప్రభుత్వం అమరావతిని సర్వనాశనం చేసింది. డీవాటరింగ్ కే మాకు సమయం పట్టింది. అమరావతిలో పనులకు సంబంధించి టెండర్లు పూర్తయ్యాయి. ఏప్రిల్ లో పనులు ప్రారంభిస్తాం. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీలో పసుపు దగ్ధంతో రైతులకు రూ.40 కోట్ల నష్టం కలిగింది. వచ్చే రెండు వారాల్లో పసుపు రైతులకు పరిహారం అందిస్తామన్నారు. ఎయిమ్స్ ఆసుపత్రి సామర్థ్యాన్ని 60శాతం నుంచి 100శాతానికి పెంచుతామని చెప్పారు.

**జైనులకు అండగా నిలబడతాం : మంత్రి లోకేష్**

అంతకుముందు గోశాల నిర్వాహకులు ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ గోసేవ చేస్తే దేవుడికి సేవచేసినట్లే. కనిపించే దైవం గోమాత. గోసంరక్షణ అనేది మనందరి బాధ్యత. నేను మంత్రి అయిన తర్వాత మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గోశాలను తిరిగి ప్రారంభించాం. ఆవు పాలు చాలా ఆరోగ్యకరం. శ్రీ భగవాన్ మహవీర్ గోశాల ఆధ్వర్యంలో మరో రెండు గోశాలలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. అందరం కలిసికట్టుగా గోసంరక్షణకు కృషిచేద్దామని చెప్పడం చాలా మంచి మాట. దానిని ఆచరణలో పెట్టడం అభినందనీయం. కూటమి ప్రభుత్వంలో గోసంరక్షణకు కృషిచేస్తున్నాం. గోకులం, గోశాలలను పెద్దఎత్తున ఏర్పాటుచేయాలని మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం జైనులకు అండగా నిలబడుతుంది. మీరు అద్భుతమైన సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సేవ మీ రక్తంలోనే ఉంది. మీకు అండగా నిలబడాల్సిన బాధ్యత తమపై ఉందని, జైనులకు ఏ సమస్యలున్నా పరిష్కరిస్తామని మంత్రి చెప్పారు. కార్యక్రమం అనంతరం మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# పల్నాడులో విధ్వంసం సృష్టించింది వైకాపా కాదా?

- మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్వర్ రెడ్డికి సవాల్ విసిరిన ఎమ్మెల్యే
- వైకాపా విధానాలపై ధ్వజమెత్తిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని
- అరాచకాలు, అఘాయిత్యాలకు పాల్పడిన జగన్ ముఠా

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** వైసీపీ 5 ఏళ్ల పాలనలో పిన్నెల్లి గ్రామం, పల్నాడు జిల్లాలోని అనేక ప్రాంతాల్లో అరాచకాలు సృష్టించి, విధ్వంసం చేసి, మనుషుల మానప్రాణాలు తీసి, కబ్జా, దగాకొరులుగా మారి పాలన సాగించింది వైసిపి ప్రభుత్వం కాదా అని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం ధ్వజమెత్తారు. మీ పాలనలో కన్ను మిన్ను గానక అనేక దుర్మార్గాలు చేసి, హత్యలు చేసి, ఆస్తులు ధ్వంసం చేసి, మహిళలపై అఘాయిత్యాలు చేసిన దుర్మార్గులు కొంతమంది పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డికి లేనిపోని మాటలు చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. మమ్మల్ని గ్రామాల నుంచి పంపించేశారు, కూటమి నాయకులు మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని చెప్పటం సిగ్గుచేటుగా ఉందన్నారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక్క వైసీపీ కార్యకర్త కూడా గురజాల నియోజవర్గంలో చనిపోలేదు. అదేవిధంగా 2019-24 మధ్య వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసాలు, కక్ష, కార్పన్యాలు రెచ్చగొట్టి 11 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను హత్య చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్యకు గురయ్యారు. అదేవిధంగా 8 మంది చిన్నారులు అక్రమ మైనింగ్ గుంతల్లో పడి చనిపోయారు. మానవత్వం మరిచిపోయి పిన్నెల్లి గ్రామంలో మనుషులను చంపారు. 40 మంది కాళ్లు, చేతులు విరగ్గొట్టారు. మహిళలపై అత్యాచారాలు చేశారు. భూములు ఆక్రమించుకున్నారు. ఆక్రమించుకున్న భూములను బ్యాంకులో పెట్టి లోన్లు తెచ్చుకున్నారు. తెలంగాణ మద్యం అమ్మారు. ఎన్నికలప్పుడు పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో నాటుబాంబులు తయారు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే మీ నీచ చరిత్ర. ఒక గ్రంథం గా తయారవుతుందని ఆయన ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో వేల ఎకరాల భూమిని ఆక్రమించుకొని బ్యాంకుల్లో పెట్టుకొని లోన్లు తెచ్చుకొని ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారన్నారు అక్రమ మైనింగ్ చేశారు. అదేవిధంగా నదీ గర్భాన్ని కూడా వదలకుండా అక్రమ మైనింగ్ చేయడం జరిగింది. తెలంగాణ మద్యం కూడా అమ్మారు. ఈ విధంగా దేన్నీ కూడా వదలకుండా ఈరోజు సర్వస్వం దోచుకున్న వైసీపీ నాయకులు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారు. ముస్లింలపై దాడులు, అదేవిధంగా తుమ్మలచెరువు సైదాపై దాడులు లేకపోతే పెదగార్లపాడు, గుత్తికొండ, పిడుగురాళ్ల మైనార్టీ బాలికలపై అఘాయిత్యాలు గాని, పిడుగురాళ్లలో బీసీ డాక్టర్ పై అఘాయిత్యం గాని, ఈరోజు అందుకే మేము జగన్మోహన్ రెడ్డిని పిన్నెల్లి ఎప్పుడు వచ్చినా ఆహ్వానిస్తాం. అని చెప్పారు ఎందుకంటే మీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చేసిన నిర్వాకం, అక్రమాలు, అఘాయిత్యాలు ఆ చర్చా వేదికలో బయటపెడతాం. ఇప్పటికే బయట పెట్టున్నాం. అదేవిధంగా నీ ప్రభుత్వంలో జరిగిన దుర్మార్గాలను కూడా అదే చర్చ వేదికలో బయటపెడతాం..

చంద్రబాబు నాయుడు "చలో ఆత్మకూరు" అప్పుడు మీరు చంద్రబాబు నాయుడు ఇంటి బయట తాళ్లు కట్టారు. మేం కట్టం. మేము తీసుకువెళ్తాం. మీరు 5 సంవత్సరాల్లో చేసిన దుర్మార్గాన్నింటినీ కూడా బయట పెడతాం. దానికి నువ్వు సమాధానం చెప్పి, మళ్ళా అక్కడ నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని మేము చెప్తున్నాం. మా ప్రభుత్వం వచ్చిన 24 గంటల్లోనే వీడియో కూడా రిలీజ్ చేశాం. వాళ్లు చేసిన దుర్మార్గాలు మనం చేయొద్దు. వాళ్ళు చేసిన దుర్మార్గాలకి, అక్రమాలకి మనం అభివృద్ధి తోని సమాధానం చెబుదాం అని ఆరోజు చెప్పడం జరిగింది. అందుకనే తల్లిని, చెల్లిని



బజారు పాలు చేసిన పులివెందుల ఎమ్మెల్యే, ఆస్తిలో వాటా లేకుండా కోర్టుకెక్కిన పులివెందుల ఎమ్మెల్యే, మహిళల గురించి మాట్లాడటం, సమాజం గురించి మాట్లాడటం, రాజకీయాల గురించి మాట్లాడటం, ప్రజలు పూర్తిగా అసహ్యించుకునే పరిస్థితిలో కూడా వైసీపీ నాయకులు వచ్చారు. వీళ్ళకి 151 సీట్ల నుంచి 11 సీట్లకు వచ్చినా బలుపు తగ్గట్లేదు. అహంకారం ఇంకా తగ్గలేదు. పూర్తిగా తగ్గిస్తాం. త్వరలో ఎంక్వయిరీలో పిన్నెల్లి లోని అఘాయిత్యాలు, పిన్నెల్లో బాంబులు ఎవరు పెట్టారు? ఎవరు మెటీరియల్ తీసుకొచ్చారు? అదేవిధంగా తంగెడలో పోలింగ్ రోజు ఎవరు పోలింగ్ బూత్ ల మీద బాంబులు వేశారు? ఇవన్నీ కూడా అక్రమాలన్నీ తేలుస్తాం,తొందర పడొద్దు. అందుకనే ఏ అక్రమాలు చేసి జగన్మోహన్ రెడ్డి దగ్గరకు వెళ్లారో, వాళ్లే ఆ పిన్నెల్లి గ్రామంలో విధ్వంసం చేసింది. అందుకే జగన్మోహన్ రెడ్డి ఈ పులివెందుల ఎమ్మెల్యే ఎప్పుడు వచ్చినా పిన్నెల్లి గాని, పల్నాడు గాని, ఫస్ట్ మీరు 5 సంవత్సరాలు చేసిన మీ దురాగతాలను మేము చర్చకు పెడతాం, దానికి మీరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని యరపతినేని సవాల్ విసిరారు.

# చైన్ స్నాచింగ్ కేసులో నిందితులు అరెస్టు

- వ్యూహాత్మకంగా కేసులను ఛేదించిన తెనాలి పోలీసులు
- 8 కేసుల్లో 7 గురు నిందితుల అరెస్టు,
- రూ.16.12,విలువైన 162 గ్రాముల బంగారు ఆభరణాలు, 5 బైకులు స్వాధీనం
- వెల్లడించిన ఎస్పీ, తెనాలి పోలీసులకు అభినందన

**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** గత రెండు సంవత్సరాల నుండి చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతూ, తప్పించుకు తిరుగుతున్న నిందితులను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. నిందితులు ద్విచక్ర వాహనాలతో చైన్ స్నాచింగ్ పాల్పడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. దొంగతనాలకు పాల్పడుతున్న వీరిపై ఇప్పటివరకు ఎటువంటి కేసు నమోదు కాకపోవడం గమనార్హం అని పోలీసులు చెప్పారు. మరికొన్ని చైన్ స్నాచింగ్ ప్రయత్నాలు చేసినట్లు పోలీస్ విచారణలో వెల్లడి. వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ శుక్రవారం చైన్ స్నాకింగ్ కేసుల నిందితులను జిల్లా పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీఎస్.సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో చైన్ స్నాకింగ్ కేసులు నిందితులు అరెస్టు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెనాలికి చెందిన పోతర్లంక సాయి మాధవ్, షేక్ మక్బుల్, మహమ్మద్ సమీర్, ధరావత్ హనుమంతు నాయక్, సయ్యద్ కరిముల్లా, షేక్ బారావలి, అన్నవరం గ్రామం కొల్లిపర మండలంకు చెందిన అమర్తులూరి నాని అనువార్లు తెనాలి పట్టణానికి చెందిన ఒక మహిళ తెనాలి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంచుపేట బ్రిడ్జి క్రిందిగా ఆటో దిగి వెళుచుండగా గుర్తు తెలియని వ్యక్తి వెనుక నుండి వచ్చి ఆమె మెడలోని బంగారు చైనును బలవంతంగా తెంపుకొని కొంత దూరం పోయిన తర్వాత వచ్చిన ఒక బైకుపై పారిపోయాడని ఫిర్యాదు అందింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెనాలి 3వ, పట్టణ సీఐ రమేష్ బాబు కేసు నమోదు చేసి,



దర్యాప్తు ప్రారంభించారు. .తెనాలి రూరల్ ఎస్సై ప్రతాప్ , కానిస్టేబుల్ వాకా.రవి ఇచ్చిన సమాచారం మేరకు చినరావూరు తోటకు చెందిన పోతర్లంక.సాయి మాధవ్ అనే వ్యక్తులు ఈ నేరానికి పాల్పడుతున్నట్లు చెప్పారు, అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా, సరదాల కోసం, జల్సాల కోసం చినరావూరు తోటకి చెందిన మరి కొంతమంది యువకులతో కలిసి ద్విచక్ర వాహనాలను దొంగిలించి, వాటితో గత రెండు సంవత్సరాల నుండి ఈ చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడుతున్నారని నిందితులు ఈ అంగీకరించారని ఎస్పీ తెలిపారు. పోతర్లంక. సాయి మాధవ్ చైన్ స్నాచింగ్ కు చేస్తూ ఉండగా మిగిలిన నిందితులలో ఎవరో ఒకరు బైకుపై ఇతన్ని ఎక్కించుకుని తప్పించుకుపోవడానికి సహకరిస్తుంటారని, ఇప్పటి వరకు 4 చైన్ స్నాచింగ్ దొంగతనాలతో పాటు తన బంధువుల ఇంట్లో ఒక దొంగతనానికి పాల్పడినాడని, దొంగిలించిన బంగారు చైనులను వీరిలో ఒక నిందితుడు అయిన షేక్.మక్బూల్ అనే అతనికి ఇచ్చి తెలిసినవారికి విక్రయిస్తూ వచ్చిన నగదుతో జల్సాల చేస్తూ ఉంటారని తెలిసినది. వీరిలో ధనావత్ హనుమంతు నాయక్ అనే వ్యక్తి తెనాలి 1వ, పట్టణంలో బైక్ దొంగతనానికి పాల్పడగా, అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగినదని, ఇతనిపై సస్పెక్ట్ షీట్ కూడా తెరవడం జరిగినదని తెలిపారు.తెనాలి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ తో పాటు బాపట్ల జిల్లా, వేమూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని చావలి గ్రామంలో కూడా ఈ ముఠా చైన్ స్నాచింగ్ కు పాల్పడినట్లు సీసీ కెమెరాల ద్వారా తెలియ వచ్చింది.అదే విధంగా తెనాలి 3వ,పట్టణం, చేబ్రోలులో ఒక్కో బైకు దొంగతనం చేసి ఈ చైన్ స్నాచింగ్లకు పాల్పడిట్లు తెలిసింది.సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేసును చేదించామని, ఇప్పటికైనా ప్రజలు సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యతను గుర్తెరిగి వ్యాపార సముదాయాలు, గృహాల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం జరిగిన కేసులను కూడా ఎంతో నేర్పుగా చేదించి దొంగిలించిన ప్రతి గ్రామమును కూడా రికవరీ చేసిన తెనాలి త్రీ టౌన్ సిఐ రమేష్ బాబు,ఎస్సై ప్రకాష్ రావు,ఎసై కరీముల్ల వారి సిబ్బంది అయిన, పిసి ఎస్.పి.మురళీ,కె.బాబురావు ఎస్.జైకర్, ఎన్.శ్రీనివాసరావు, డి.సురేష్ బాబు, ఏ.అనిల్ కానిస్టేబుళ్లను అభినందించి వారికి రివార్డులను అందజేసినారు. వారికి దిశ నిర్దేశం చేస్తూ ఎప్పటికప్పుడు కేసుల పురోగతిని పర్యవేక్షించిన తెనాలి డిఎస్పి జనార్ధన్ రావుని ప్రత్యేకంగా అభినందించారు.

## ట్రిపుల్ ఎక్స్ సోప్స్ అధినేత మృతికి కేంద్ర మంత్రి పెమ్మసాని సంతాపం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** పరోపకారి, సామాజిక సేవకులు, స్నేహశీలి అయిన మాణిక్వేల్ గారి ఆకస్మిక మరణం పట్ల గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్రమైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాణిక్యవేల్ మరణం గురించి ఢిల్లీలో ఉన్న పెమ్మసాని తెలుసుకుని, తన సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు నుంచి గుంటూరు వచ్చి, త్రిబుల్ ఎక్స్ సోప్ అనే వ్యాపార సంస్థ ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగిన ఆయన ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని పెమ్మసాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వితరణ చేసిన మానవతావాది అయిన శ్రీ మానిక్వేల్ పవిత్ర ఆత్మకు సద్గతి లభించాలని, మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు పెమ్మసాని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం

(మొదటి పేజీ తరువాయి)



రథాన్ని లాగేందుకు విచ్చేయగా లోకేష్ గారు, పెమ్మసాని ని ప్రజలు సాదరంగా ఆహ్వానించారు. స్వామివారి దివ్య రథాన్ని లాగేందుకు భక్తులు, ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. వేలాదిగా తరలివచ్చిన భక్తజన సందోహం నడుమ మంగళగిరి పురవీధులు జన సందోహమయ్యాయి. అర్చకులు స్వామివారి ఉత్సవ విగ్రహాలకు హారతులు పట్టిన అనంతరం దివ్య రథోత్సవం కన్నుల పండుగగా ముందుకు సాగింది. ఈ రథోత్సవంలో ప్రజలు భక్తులతో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రిబుల్ ఎక్స్ మాణిక్యవేలుకు కన్నీటి వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)



ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఢిల్లీ నుండి మాణిక్యవేల్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, తెదేపా, జనసేన, భాజపా నాయకులు మాణిక్యవేల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం అంతిమయాత్ర ఆయన ఇంటి వద్ద నుండి కొనసాగింది. పలువురు అభిమానులు, మాణిక్యవులతో సమీర్ సంబంధం ఉన్న నాయకులు, త్రిబుల్ ఎక్స్ సోప్ సిబ్బంది, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని మాణిక్యవేలుకు కన్నీటి వీడ్కోలు చెప్పారు. సిబ్బందితో ఆయనకున్న అనుబంధాన్ని, పేరుపేరునా ఆయన ప్రతి ఒక్కరిని పిలిచే వారంటూ అభిమానులు, సోప్స్ కంపెనీ సిబ్బంది కన్నీటి పర్యంతమయ్యారు. గుంటూరులో త్రిబుల్ ఎక్స్ సోప్ సంస్థను ప్రారంభించిన తర్వాత అంచెలంచెలుగా ఎదిగిన మాణిక్యవేలు ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి అనే తత్వాన్ని బాగా అలవర్చుకున్నారు. పేదలకు, విద్యార్థులకు, ఆధ్యాత్మిక చింతన ఉండే దేవాలయాలకు, విరివిగా తన సంపాదనలో కొంత విరాళాలుగా ఇస్తూ తన దాతృత్వాన్ని మాణిక్యవేరు చాటుకున్నారు. ఆయన అభిమానులు, ఆయన చేతుల మీదుగా దాతృత్వం పొందిన అనేక మంది మాణిక్యవేల్ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన మరణించిన ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అభిమానులు, కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## కన్నులవిందుగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి

# కల్యాణమహెూత్సవం

- సతీసమేతంగా పాల్గొన్న మంత్రి లోకేష్
- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పణ



మంగళగిరి మేజర్ న్యూస్: యుగయుగాల దేవుడు మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి 12.00 గం.లకు నిర్వహించిన స్వామి వారి కల్యాణమహెూత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, నారా



బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామివారికి ప్రభుత్వం తరపున నారా లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య వైభవంగా జరిగిన స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించి స్వామివారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివార్లకు విష్వక్షణ ఆరాధన, పుణ్యాహవాచనం రక్షాబంధనం, మధుపర్క నివేదన, స్వామివారి పాదపక్షాలన, విశేష అర్చన, మహా సంకల్పం, ముత్యపు తలంబ్రాలు, బ్రహ్మముడి, మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ దంపతుల రాకను పురస్కరించుకుని ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ దంపతులకు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



దుగ్గిరాల , మేజర్ న్యూస్

దుగ్గిరాల మండలంలోని పలువురు కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను శుక్రవారంఎంపీపీ షేక్ జబీన్ ,తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షురాలు కే.సంనేని శ్రీ అనిత,మాజీ జడ్పిటిసి యేళ్ళ జయలక్ష్మి, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి శ్రీనివాసరావు. రేవేంద్ర పాడు గ్రామ ఎంపీటీసీ కొప్పుల మధు లు పాల్గొని బాధితుల కు చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి చెక్కులను అంద జేశారు. రేవేంద్రపాడు గ్రామంనకు చెందిన శృంగారపాటి వినయ కుమారి కి రెండు లక్షల 38 వేల రూపాయలు ,ఇజ్జ గాని అప్పారావుకు 24,000 వేలు గంగినేని భావన శ్రీ కి 25,000, కె. కృష్ణరావుకు 25,000 రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులను పంపిణీ చేసిన వారిలో ఇంటూరి శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్య క్షులు మ.న్నెం అశోక తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిధిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



దుగ్గిరాల,మేజర్ న్యూస్

దుగ్గిరాల మండలంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను కూటమి నాయకులు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి శుక్రవారం అందజేశారు చిలువూరు . గ్రామానికి చెందిన కిలారు భానుకు 30,000 వేలు, పెద కొండూరు గ్రామానికి చెందిన బారమ్మ సుబ్రమణ్యం కు 61,800 , ఈమని గ్రామానికి చెందిన రావుని సాంబశివరావు కు 31,000, మంచికలపూడి గ్రామానికి చెందిన యార్లగడ్డ శివ సత్యనారాయణ కు 25,000. వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షురాలు కే. సం నేని శ్రీ అనిత, జనసేన మండల పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీని వాస్ రావు ,రేవేంద్రపాడు ఎంపిటిసి కొప్పుల మధు, మంచికలపూడి ఎంపీటీసీ ఎం .రామయ్య మాజీ జడ్పిటిసి యేళ్ళ జయలక్ష్మి ,చిలువూరు గ్రామ పార్టీ అధ్యక్షులు తోటకూర సీతారామయ్య, పెద కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం. ధనుంజయ, రేవేంద్రపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, మంచికలపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాస రావు, నియోజకవర్గం తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి శ్రీనివాసరావు, నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు ఎం. అశోక్, యడ్ల సాయి కృష్ణ, కే. కృష్ణ, చిలువూరు శేషగిరి, తోట పిచ్చయ్య, జనసేన నాయకులు హేమంత్, కిషోర్, వినోద్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయరెడ్డికి టీడీపీ నేత బ్రహ్మయ్య నివాళి



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

నరసరావుపేట మండలం జొన్నలగడ్డకు చెందిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ భవనం ఆంజనేయరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నేత, శ్రీ కృష్ణ చైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ కొల్లి బ్రహ్మయ్య శుక్రవారం ఆంజనేయ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# హెూలీ... విషాదం



పెదకాకాని, మేజర్ న్యూస్: మండల పరిధిలో హెూలీ పండుగ నాడు విషాద చాలు నెలకొన్నాయి. స్థానికుల వివరాలు ప్రకారం మండల పరిధిలోని నంబూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన దాసరి జాషువా(12) నంబూరు హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం హెూలీ పండుగ పురస్కరించుకొని రంగులు చల్లుకునే నేపథ్యంలో మృతునికి పేడ పూశాడు. దీంతో ఇంట్లో వాళ్ళు అరుస్తారని ఉద్దేశంతో కాలువలకు వెళ్లి కడుక్కునే క్రమంలో కాలుజారి మృతి చెందినట్లు తెలిపారు. బాలుని మృతితో ఆ ప్రాంతం అంతా విషాద చాయిలు నెలకొన్నాయి.

# పారిశుధ్య పనులు చేయడానికి రోజువారీ వేతనంపై కార్మికులు కావాలి

## ఆసక్తి కల్గిన వారు జీఎంసీ పేర్లు నమోదు చేసుకోండి



నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో పారిశుధ్య పనులు చేయడానికి రోజువారీ వేతనంపై కార్మికులు అవసరమని, ఆసక్తి కల్గిన వారు గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాల్ సెంటర్ లో నేరుగా లేదా 08632345103 కి కాల్ చేసి తమ వివరాలు నమోదు చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా నగరాన్ని స్వచ్ఛ గుంటూరుగా తీర్చి దిద్దుకోవాడానికి ప్రస్తుతం ఉన్న కార్మికులకు అదనంగా కార్మికులు అవసరమన్నారు. కనుక రోజువారీ వేతనంపై కేటాయించిన ప్రాంతాల్లో కేటాయించిన పారిశుధ్య పనులు చేయడానికి ఆసక్తి ఉన్నవారు వివరాలు నమోదు చేసుకోవా లన్నారు. అలాగే వార్డుల వారీగా చెత్త తరలించడానికి 15 రోజులకు అద్దె ప్రాతిపదికన ట్రాక్టర్ లు అవసరమని ఆసక్తి కల్గిన ట్రాక్టర్ యజమానులు నగరపాలక సంస్థ కాల్ సెంటర్ లో నేరుగా, లేదా పైన తెలిపిన నంబర్ కి కాల్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే డివిజన్లలో మైక్రో ప్యాకెట్స్ వారీగా కార్మికు లను క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశామని, ఉత్తర్వుల మేరకు కేటాయించిన వార్డ్ ల్లోనే కార్మికులు విధులు నిర్వహించా లన్నారు. అనధికార సూపర్వైజర్ల పేరుతో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు కూడా వారికి కేటాయించిన వార్డ్ ల్లో పారిశుధ్య పనులకు హాజరు కావాలని స్పష్టం చేశారు.

24 గంటల్లో కేటాయించిన వార్డ్ ల్లో విధులకు హాజరుకాని ఎడల వారి స్థానంలో బదిలీ కార్మికులను ఆప్కాస్ లో రెగ్యులర్ గా నమోదు చేయడానికి సిఫార్స్ చేస్తామని తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లు తమ వార్డ్ ల్లో కేటాయించిన కార్మికులను మాత్రమే విధులు కేటాయించాలని, అతిక్రమించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

# కర్పూరపు ఫౌండేషన్ 10 వేల మందికి ప్రసాదాలు, కూల్ డ్రింక్స్ పంపిణీ



**మాచవరం, మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లా మాచవరం మండలం సింగరాయపాలెం గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత సింగరుట్ల స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి (కొండ సింగరయ్య) వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా కర్పూర ఫౌండేషన్ అధ్యక్షుడు కర్పూరపు వెంకటేష్ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం, దర్శనార్థం వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదాలు , కూల్ డ్రింక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్పూరం ఫౌండేషన్ అధ్యక్షులు కర్పూరపు వెంకటేష్, య దవల్లి కొండలు, యరగాని వెంకట్ (లడ్డు),దాసరి నాగరాజు , పి .రమణ పిల్లుట్ల గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ బహటం రాజు, వడ్డెర పిచ్చారావు, టీడీపీ బిసి సీనియర్ నాయకులు బడుగుల శ్రీను, టీడీపీ మండలబిసి సెల్ అధ్యక్షులు నల్లబోతుల శ్రీను, నాగరాజు, బాజీ, కర్పూరపు సనత్ కుమార్,మురాల శ్రీనివాసరావులి తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ సింగర చెరువును సందర్శించిన చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్**

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని పట్టణ పుర ప్రజలకు త్రాగునీటి అందించడంలో తగిన జాగ్రత్తలు వహించి స్వచ్ఛమైన త్రాగు నీరు సరఫరా చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు మునిసిపల్ అధికారులను ఆదేశించారు శుక్రవారం సింగర్ చెరువును చీఫ్ విప్ జీవి సందర్శించారు. నీటి సరఫరాపై పర్యవేక్షణ పెంచి, మీరు వృధా కాకుండా చర్యలు తీసుకొని ప్రతిరోజు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దస్తగిరితో పాటు కౌన్సిలర్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇవివి యువ కళావాహిని ఆధ్వర్యంలో సినీనటి ఉదయ్ భానుకు ఘన సన్మానం



**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్ :**

గుంటూరు విద్యానగర్‌లోని ప్రముఖ ప్రవేట్ గృహము నందు ఇవివి యువకళ వాహిని అధ్యక్షులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియ సమావేశంలో ఉదయ్ భానుకు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఇవివి యువకళవాహిని విశిష్ట మహిళా పురస్కారాన్ని ఉదయ భానుకు అందించారు. ఈ సందర్భంగా నటి ఉదయ భాను మాట్లాడుతూ పురస్కా రాలే నటులకు ప్రేరణ అన్నారు. ఇవివి యువ కళావాహిని ఉన్న అనుబంధాన్ని వివరించారు.

ఇవివి యువ కళావాహిని అధ్య క్షులు రచ్చ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉదయభాను నటిగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిం చారు.

ఈ కార్యక్రమంలో ఇవివి యువ కళావాహిని అధ్యక్షులు కృష్ణమూర్తి, సభ్యులు రఘు, పి.కిరణ్, గుప్త తదిత రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్నదాన సత్రాన్ని, ఆశ్రమాన్ని కూల్చడం అన్యాయం : ఆవాజ్ కమిటీ




**గుంటూరు మేజర్ న్యూస్:**

కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం కాశీనాయన మండలంలోని కాశీనాయన జ్యోతి క్షేత్రం ఆశ్రమాన్ని, అన్నదాన సత్రాన్ని కూటమి ప్రభుత్వం కూల్చడాన్ని ఆవాజ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ చిష్టి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్లుగా కులమతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటు వంటి ఈ ఆశ్రమం కూల్చడం దుర్మార్గమని అన్నారు. దేవదాయ శాఖ మంత్రి రామ్ నారాయణ రెడ్డి చేసిన వ్యాఖ్యలు టైగర్ జోన్ పరిధి అనదాన్ని ఆ టైగర్లు అదానీ మరియు అంబానీలా అని ప్రశ్నించారు. టైగర్ జోన్ పరిధి సాకుతో ఆశ్రమాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ సంస్థలకు అక్కడ ఉన్నటువంటి ఖనిజ నిక్షేపాలని కట్టబెట్టే కుట్ర ఇందులో దాగి ఉందని అభిప్రాయపడ్డారు. మేమే హిందూ ధర్మ పరిరక్షకులమని మాట్లాడేట టువంటి హిందుత్వ శక్తులు ఇప్పుడెందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నష్ట నివారణ చర్యలుగా ఆశ్రమాన్ని పున నిర్మించాలని ఆవాజ్ కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.

# గొప్ప సంఘ సేవకుడు మాణిక్యవేల్

## - జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు మేజర్ న్యూస్:**

సేవా రత్న, విద్యాదాత, అన్నదాత స్ఫూర్తిదాత, ట్రిపుల్ ఎక్స్ సోప్స్ అధినేత అరుణాచలం మాణిక్యవేల్ మరణం తీరని లోటని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. శుక్రవారం అరండాల్ పేటలోని ఆయన నివాసంలో మాణిక్యవేల్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కష్టపడటం ఒక్కటే విజయానికి దారి అని తన జీవితం ద్వారా నిరూపించిన స్ఫూర్తిదాత మాణిక్యవేల్ అంటూ కొనియాడారు. తన సంపాదనలో అధికభాగాన్ని కార్మికులకు , సమాజానికి , దైవ చింతనకు కేటాయించిన మహామనిషి మాణిక్యవేల్ అని ఆళ్ళ హరి అన్నారు. నివాళులర్పించిన వారిలో రెల్లి రాష్ట్ర నేత సోమి ఉదయ్ కుమార్ , మిద్దె నాగరాజు, చెన్నం శ్రీకాంత్ ఉన్నారు.

# అయ్యప్ప పూజలో పాల్గొన్న జూలకంటి

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:

స్థానిక సొసైటి కాలనీలోని శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి ఆలయంలో కొలువుదీరిన హరిహర సుతుడిని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం దర్శించి, మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ అయ్యప్ప స్వామి పుట్టిన రోజు పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే జూలకంటి ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదపండితులు స్వామి వారికి పంచామృతాలతో నిర్వహించే అభిషేకాలను తిలకరించారు. విశేషాలంకరణలో ఉన్న స్వామికి ఎమ్మెల్యే జూలకంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వర్గీకరణ అమలు జిల్లా ప్రాతిపదికన వద్దు

## మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్

**గుంటూరు మేజర్ న్యూస్:**

వర్గీకరణ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రాతిపదికన ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని అలా చేస్తే అది ఆర్టికల్ 371డి కి విరుద్ద మవుతుందని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అబజిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం అరండల్ డల్ పేట లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ జిల్లా యూనిట్ గా వర్గీకరణ అమలు చేస్తే న్యాయ సమస్యలు వస్తాయని తద్వారా మాదిగల పోరాటం వృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి న్యాయ నిపుణుల సలహా తీసుకొని సరైన దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో వర్గీకరణమాలు అయితే దేశంలోని వర్గీకరణ అమలు చేసిన తొలి వ్యక్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే ఆ క్రెడిట్ దక్కుతుందని తెలిపారు. తెలంగాణలో ఎలా అయితే ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం వర్గీకరణ అమలు చేస్తున్నారో అలాగే ఏపిలో కూడా అమలు చేయాలని కోరారు. మంత్రి వర్గ ఉపసంఘం ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.వైసిపి వర్గీకరణపై గోడ మీద పిల్లిలా ఉందని విమర్శించారు. వైసీపీకి ఏమాత్రం రాజకీయ పార్టీ లక్షణాలున్నా



తక్షణం వర్గీకరణ పై తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దళిత సంక్షేమాన్ని వైసిపి గాలి కొదిలేసిందని దుయ్యబట్టారు. నా గురించి మాట్లాడే స్థాయి వైసిపి నేత కనకారావు మాదిగకు లేద న్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో వైసిపి పార్టీ వైఖరి చెప్పే దమ్ము కనకారావు మాదిగకు ఉందా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే నేను అన్ని పదవులు నిర్వహించానని తెలిపారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి నన్ను మోసం చేశాడు. నాలాగా మిమ్మల్ని కూడా ఆంధ్ర శశికళ, సకల శాఖ మంత్రి మోసం చేస్తాడని హేచ్చరించాడు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీమోర్చా నాయకులు దర్శనపు శ్రీనివాస్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పాలకాయల వెంకట్, మాదిగ నాయకులు బెజవాడ ప్రభాకర్, వినుకొండ నవీన్ పాల్గొన్నారు.

# మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్యరథోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్



మంగళగిరి మేజర్ న్యూస్: వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు నిర్వహించిన మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య రథోత్స వంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. జై నారసింహ, గోవింద నామస్మరణల మధ్య రథాన్ని లాగారు. స్వామివారి దివ్యరథోత్సవాన్ని వీక్షించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. పురవీధులు భక్త జనప్రవాహంతో కిక్కిరిసి పోయాయి. రథాన్ని లాగేందుకు అందరూ పోటీపడ్డారు. అర్చకులు స్వామివారికి హారతి ఇచ్చి దివ్య రథోత్సవాన్ని ప్రారంభించారు. అంతకుముందు స్వామివారి రథోత్సవంలో పాల్గొనేందుకు దేవాలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.







# నేడు వెల్దుర్తిలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్..

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:**

నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా శనివారం ఉదయం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వ హిస్తున్నట్లు శుక్రవారం టిడిపి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలను వినతుల రూపంలో నేరుగా శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారిస్తారు. కావున ఈ కార్యక్రమాన్ని నియోజక వర్గ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ప్రజలు సమర్పించే అర్జీలో ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి అందజేయాలని సూచించారు.

# పెదకాకాని బాజీ బాబా సన్నిధిలో మౌలిక వసతులు మృగ్యం

## అవస్థలు పడుతున్న భక్తులు

## పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా పాలన

**పెదకాకాని మేజర్ న్యూస్ :-** ముస్లింలకు అత్యంత ప్రసిద్ధ స్థలాలలో ఒకటైన పెదకాకాని హాజరత్ సయ్యద్ షహీద్ అవులియా బాబా వారికి 537 సంవత్సరాల ఘన చరిత్ర ఉంది. గతంలో ఈ దర్గా ముత వల్లీల ఆధీనంలో ఉండి అభివృద్ధికి నోచుకోక వెనకబడి ఉండేది. గత 15 సంవత్సరాల క్రితం రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ అధీనంలోకి వచ్చింది. దర్గాకు వచ్చే భక్తులు తమ కష్టాలను బాబా వారికి విన్నవించుకోవడానికి ఎంతో దూరం నుండి ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి దర్గాకు వచ్చే భక్తులను సౌకర్యాల లేమి వెక్కిరిస్తుంది. కనీస అవసరాలైన త్రాగునీరు, స్నానపు గదులు, మరుగు దొడ్లు, విశ్రాంతి గదులు లేవని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్నానం చేయాలన్న, బట్టల మార్చుకోవాలన్నా ఇప్పటికీ దర్గా వద్ద ఉన్న బావినే ఆశ్రయించాల్సి వస్తుంది. ఒకటే బావి కావడంతో ఈ ప్రాంతమంతా అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంటుంది. మరుగుదొడ్లు కూడా సరిగ్గా లేక ఒక్కొక్కసారి బహిరంగ ప్రదేశాలలో చేయాల్సి వస్తుందని భక్తులు వాపోతున్నారు. మహిళల పరిస్థితి అయితే మరీ ధమనీయంగా ఉంటుంది. దీంతో దర్గాకు వచ్చే భక్తుల పట్ల మరి ముఖ్యంగా మహిళలను కొందరు ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది భక్తులు వచ్చే ఈ

**ముస్లిం సోదరుల ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో పెదకాకాని బాజీ బాబా దర్గా ఒకటి. ఇక్కడకు రాష్ట్రంలోని మూలల నుంచి కులాలకు అతీతంగా భక్తులు వస్తుంటారు. వక్ఫ్‌బోర్డ్ ఆధ్వర్యంలో నడిచే ఈ దర్గాలో కనీస మౌలిక వసతులు లేవంటే అతిశయోక్తి కాదు. రోజురోజుకు ఇక్కడకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న కనీసం పారిశుద్ధాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు.కనీస వసతులు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుంది**

దర్గా ఆదాయం బాగానే ఉంటుంది. లక్షలాది రూపాయల ఆదాయం కలిగిన ఈ దర్గాలో మౌలిక వసతులును కల్పించాల్సిన వక్ఫ్‌బోర్డు అధికారులు ఈ పవిత్ర పుణ్యక్షేత్రాన్ని కేవలం రాబడి యంత్రాంలానే చూస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. హుండీ లెక్కింపు కూడా అంతంత మాత్రమే జరుగుతుందని భక్తులు పెదవిరుస్తున్నారు. వచ్చే ఆదాయాన్ని బట్టి కనీసం పారిశుద్ధ్య పనులు కూడా సక్రమంగా నిర్వహించడం లేదని, ఎండ,వాన కాలాలలో భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా అనే కొనసాగితే రాబోయే కాలంలో దర్గా తన ప్రాముఖ్యతను కోల్పోయి భక్తుల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం లేకపోలేదని, ఇకనైనా ఉన్నతాధికారులు బాజీ బాబా దర్గా పై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.







# ప్లాస్టిక్ నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్**

పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను ప్రజలందరూ నిషేధించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. వినుకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వినుకొండ పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల హర్ష స్కూల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు.






చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని, 100 మైగ్రేన్ ఉన్న ప్లాస్టిక్ భూమిలో కరగకపోవటంతో కాలుష్యం పెరుగుతుందని, త్రాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్య పాలవడం, ఆవులు, అనేక జీవ ప్రాణులు మరణిస్తున్నా యన్నారు. ప్లాస్టిక్ వాడకం వచ్చే కాలుష్యంతో అనేక ప్రమాదాలు ఉన్నాయని, ప్రజలందరూ ఐక్యంగా ప్లాస్టిక్ వాడకండి నియంత్రించి పర్యావరణాన్ని కాపాడు కోవాలని కోరారు. వినుకొండ ప్రాంతంతో పాటు పల్నాడు జిల్లాలో వ్యాపారులందరూ ప్లాస్టిక్ విక్రయాలను వెంటనే నిలిపివే యాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నియంత్రణలో ప్రభుత్వం నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ కలిసి ప్లాస్టిక్ వాడకం నియంత్రించి స్వచ్ఛాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, కూటమి పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ పొదుపు పై అవగాహన కల్పిస్తున్న కెఎల్ యు విద్యార్థులు

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



ఒక యూనిట్ విద్యుత్ పొదుపు ఒక యూనిట్ విద్యుత్ ఉత్పత్తి కంటే గొప్పదని, రోజు వారీ జీవితంలో అత్యవసరమైన విద్యుత్ని సమర్థవంతంగా వినియోగించు కోవటం వల్ల బిల్లు తగ్గటంతోపాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ ప్రజలకు సూచించారు. శుక్రవారం తాడేపల్లి మండలంలోని చిర్రావూరు గ్రామంలో కెఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం సీఎస్ఈ హానర్స్ ఆధ్వర్యంలో విద్యుత్ పొదుపు, నిర్వహణ అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎల్ఈడీ బల్బులు, ఇన్వర్టర్ టెక్నాలజీ ఉన్న 5 స్టార్ రేటింగ్ ఉన్న గృహోపకరణాల వినియోగం, అవసరంలేనిచోట ఫ్యాన్లు, లైట్లు, టీవీలు, ఏసీ, కూలర్లు ఆఫ్ చేసి సూర్యకాంతి వినియోగించటం ద్వారా విద్యుత్ ఆదా చేయవచ్చునని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని సోలార్ వాటర్ హీటర్, సోలార్ లైట్లు వాడితే విద్యుత్ ఖర్చు గణనీయంగా తగ్గించుకోవచ్చునని, ఫ్యాన్ తో కలిపి ఏసీని వాడటం, టెంపరేచర్ 24-26వద్ద ఉంచటం, స్మార్ట్ టెక్నాలజీతో ఆటోమెటిక్ విద్యుత్ పరికరాల వినియోగించటం మంచిదని ఆయన వివరించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ సెంథిల్ అథితన్ తదితరులు అభినందించారు.

## లఘువరపు బ్రదర్స్ ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శన



**మాచవరం మేజర్ న్యూస్**

పల్నాడు జిల్లా మాచవరం మండలం సింగరాయపాలెం గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత సింగరుట్ల స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి (కొండ సింగరయ్య) వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా లఘువరపు బ్రదర్స్ ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శన జరిపించటం జరిగింది. లఘువరపు బ్రదర్స్ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం మరియు దర్శనార్థం వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఉచిత వినోదాన్ని కలిగించారు. ఈ కోలాట ప్రదర్శన వచ్చిన భక్తులను ఎంతగానో అలరించింది. అంతేగాక స్వామివారి దర్శనానికి వచ్చిన వారికి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం పిల్లట్ల సర్పంచ్ రఘువరపు శివ పార్వతి సాంబశివరావు , లఘువరపు నాగేశ్వరరావు, లఘువరపు వెంకటరామయ్య, లఘువరపు శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగింది.

## గుండిమెడలో మొక్కలు నాటుతున్న కెఎల్ యు విద్యార్థులు

### స్మార్ట్ విలేజ్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుండిమెడ గ్రామంలో పెద్ద ఎత్తున చెట్ల నాటే కార్యక్రమం నిర్వహించినట్లు కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ సాక్ డైరెక్టర్ పి సాయి విజయ్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కె ఎల్ విశ్వవిద్యాలయం విద్యార్థులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో స్మార్ట్ విలేజ్ రెవల్యూషన్ డొమైన్ గ్రీన్ ఇన్నోవేషన్లో భాగంగా జీవ వైవిధ్యాన్ని మెరుగు పరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యత పెంచడం కోసం గ్రామంలోని అంగన్వాడి పాఠశాల, గ్రామ మైదాన ప్రాంతంలో కీలక ప్రదేశాలలో మొక్కలు నాటి వాటి యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామస్తులు అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక సభ్యులు మరియు గ్రామస్తుల నుండి అధిక స్పందన లభించింది. ఈ సందర్భంగా సాక్ డైరెక్టర్ సాయి విజయ్ మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పౌరులుగా, పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి కర్తవ్యమన్నారు. ఈ చొరవ ద్వారా, విద్యార్థులలో పర్యావరణ బాధ్యత యొక్క భావాన్ని కలిగించడంతో పాటు పచ్చదనాన్ని పెంచే ప్రయత్నాలలో చురుకుగా పాల్గొనడానికి సమాజాన్ని ప్రేరేపించడాన్ని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. చెట్ల పెంపకం, నేల పరిరక్షణ, సామాజిక, పర్యావరణ పరిరక్షణ పై బాధ్యతను విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఉండడం గ్రామస్తులు అభినందించారు. కెఎల్ యూనివర్సిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా స్మార్ట్ విలేజ్ రెవల్యూషన్ కోఆర్డినేటర్లు పి. వి. సత్యనారాయణ, టి. శివ కృష్ణ సారథ్యం వహించగా కార్యక్రమం నిర్వహించినందుకు విద్యార్థులను,స్మార్ట్ విలేజ్ రెవల్యూషన్ కోఆర్డినేటర్ లను వర్సిటీ వీసీ డాక్టర్ జి పార్థ సారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ లు డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగ ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, సాక్ డైరెక్టర్ పి సాయి విజయ్ తదితరులు అభినందించారు.

## వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



తెనాలి, మేజర్ న్యూస్ : వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె శ్రీనివాస్ పేర్కొన్నారు. తెనాలిలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం ఆయన వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా రహిత సమాజ స్థాపనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్న దన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో నాటు సారా తయారీ గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించి నాటు సారా తయారుచేస్తున్న బట్టీలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పల్నాడు జిల్లాలోని మాచర్ల, నరసరావుపేట, క్రోసూరు, పిడుగురాళ్ల, గురజాల ఆయా మండలాల్లో నాటుసారా అధికంగా తయారు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నవోదయం కార్యక్రమంలో భాగంగా సారా నిషేధానికి చర్యలు తీసుకుందన్నారు. దీనితో పాటు కల్తీ మద్యం అమ్మకాలు జరిపినా ఉపేక్షించేది లేదన్నారు. ఈ ఏడాది ఇప్పటికే ఉమ్మడి జిల్లాల్లో 600 కు పైగా నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు, నాటుసారా తయారీపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కేసుల్లో 359 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. 146.25 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 558 లీటర్ల లిక్కర్, 8.9 లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నాటు సారా తయారీకి ఉపయోగించే 17750 లీటర్ల బెల్లపు ఊట, 2 కేజీల నల్ల బెల్లంను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. 2 కేజీల గంజాయి, 8.008 గ్రాముల కొకైన్, 1.014 గ్రాముల ఎం డి ఎం ఏ స్వాధీనం చేసుకుని ఆరు వాహనాలను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. వీటిపై 49 కేసులు నమోదుచేసి తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి 224 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. 453 లీటర్ల మద్యం, 9 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా డిఫెన్స్ మద్యం అమ్మకాలపై దాడులు చేసి 71 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాల మద్యం 33 లీటర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కల్లు దుకాణాల్లో 81 శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపా మని చెప్పారు. 115 బార్లు, 29 వైన్స్ షాపుల్లో మద్యాన శాంపిల్స్ పరీక్షకు పంపామన్నారు. మద్యం బాటిల్స్ లో కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు సమయ పాలన పాటిస్తూ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో డీపీవో వి అరుణ కుమారి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ మరియదాసు, సీఐ కె వి చలం పాల్గొన్నారు.

## ఆపదలో ఆధుకున్నారు.. చల్లంగుండాలి

**40 మందికి రూ.50 లక్షలు విలువైన చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నసీర్**

**ఇప్పటి వరకు 103 మందికి రూ.కోటిపైగా సీఎం రిలీఫ్ ఫండ్ సాయం**



**గుంటూరు జిల్లా మేడి దినపత్రిక సూర్య బ్యూరో**

అయ్యా.. ఉన్నదంతా ఆస్పత్రికే పెట్టాం. అవి చాలక అప్పులు చేసి మరీ వైద్యం చేయించాం. ఇప్పుడు ఇల్లు గడవడం కూడా కష్టంగానే ఉంది. ఇలాంటి సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు, మీరు పెద్ద కొడుకులా అధుకున్నారు.. మీకు రెండు చేతులు జోడించి నమస్కరిస్తున్నానయ్యా.. నువ్వు చల్లంగుండాలి' అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ను సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందుకున్న బాధితురాలు మనసారా ఆశీర్వదించారు. గుంటూరులోని తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో 40 మంది బాధితులకు ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా రూ.50 లక్షలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న బాధితులు చెమ్మగిల్లిన కళ్లతో ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఇది తమ కుటుంబాలకు చాలా పెద్ద సాయమని వారు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నాలుగు వేళ్లు నోట్లోకి వెళ్లాలంటే రెక్కలు ముక్కలు చేసుకునే పేదళ్లకు అనారోగ్యం చుట్టుముడితే తీవ్ర ఇబ్బందులు పడతారని, అలాంటి వారికి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కొండంత అండగా నిలుస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా క్షతగాత్రుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా మారుతున్నామని చెప్పారు. ఇప్పటి వరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 103 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సుమారు కోటి రూపాయలకుపైగా సాయమందించామని తెలిపారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో సీఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ నాణ్యమైన వైద్యం దరిచేరుతుందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిని కేవలం 9 నెలల కాలంలోనే రూపురేఖలు మార్చేశామని, అనేక వైద్య సేవలను మెరుగుపరిచామని చెప్పారు. పేదల వైద్యానికి బడ్జెట్ లో అధిక ప్రాధాన్యమిచ్చామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.

# తెదేపా హయాంలోనే సంక్షేమ పథకాల సృష్టి

- మహిళా సంక్షేమమే మా బాట
- సంక్షేమ పథకాలకు ఆద్యుడు , సృష్టికర్త చంద్రబాబు
- అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం అండ దండ
- సమాజంలో అన్ని వర్గాలకు ఆర్థిక పరిపుష్టి కల్పిస్తాం
- గురజాల శాసనసభ్యుడు య రపతినేని వెల్లడి



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోందని గురజాల శాసనసభ్యుడు యరపతినేని. శ్రీనివాసరావు చెప్పారు శుక్రవారం ఆయన గురజాలలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన ఆయన మాట్లాడుతూ ఇంటిని సమర్థవంతంగా నడిపే మహిళ, రాజకీయాల్లోనూ మరింత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారన్నారు. దానికి కొనసాగింపుగా చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా పథకానికి శ్రీకారం చుట్టి వారి జీవన స్థితిగతులను మార్చారు.మహిళల పేరు మీద ఇళ్ల పట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి పథకాలు ఎన్నో ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారు. దీనికి కొనసాగింపుగా కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ 2025 -26 బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమానికి రూ.4332 కోట్లు కేటాయించారు. 2025 -26 రాష్ట్ర బడ్జెట్ ప్రత్యేకించి మహిళల బడ్జెట్ అని ఎమ్మెల్యే చెప్పారు..మహిళల సంక్షేమానికి, ఆర్థిక పరిపుష్టికి తోడ్పడి రాష్ట్రంలోని మహిళల సాధికారతకు బాటలు వేస్తుంది. వైసీపీ హయాంలో రాష్ట్రంలో మహిళలు ఉన్నారన్న సంగతే మరిచి బడ్జెట్ లో వారికీ అన్యాయం చేశారు. ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేలు బలవంతంగా వసూలు చేశాడు. సెంటు పట్టా పేరుతో మహిళలను అప్పులపాలు చేశారు. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పాడుబెట్టాడు. పెళ్లి కానుకల రద్దు, కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల జీతాలు చంద్రన్న రూ.6,300 పెంచగా, జగన్ పెంచింది కేవలం రూ.1000 మాత్రమే. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4% కాగా, ఏపీలో జగన్ పాలనలో మాత్రం 96.2% నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోంది. వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నారులు మిస్స య్యారు. మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ ప్రధాన కారణం. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీని రూ.5 లక్షల వరకు అమలు చేస్తే, రూ.10 లక్షలకు పెంచుతానని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రూ.3 లక్షలకు కుదించాడు. ఆ రూ.3 లక్షలకు వడ్డీ కూడా కేంద్రమే భరించింది తప్ప.. జగన్ రెడ్డి ఇచ్చింది సున్నా. 10 వేల కోట్ల పొదుపు సొమ్ము, రూ.2100 కోట్ల అభయహస్తం నిధులు దోచేసిన జగన్ రెడ్డి డ్వాక్రా వ్యవస్థ గురించి మాట్లాడే కనీస అర్హత వైసీపీ నేతలకు ఉందా అని యరపతినేని ప్రశ్నించారు. అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చి నాన్నబుడ్డిలో రూ.70వేలు గుంజుకున్నాడు. మహిళల్ని పారిశ్రామి కంగా ప్రోత్సహించే పారిశ్రామిక రాయితీలు ఎగ్గొట్టారు. ఆడ బిడ్డకు అండగా నిలిచేందుకు తెచ్చిన పెళ్లి కానుక రద్దు చేశారు. బాలికల చదువుల్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో తెచ్చిన బడికొస్తా సైకిళ్ల పంపిణీ రద్దు చేశారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవించిన ప్రతి మహిళనూ సురక్షితంగా ఇంటికి చేర్చే తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ని దూరం చేసాడు? గిరిజన ప్రాంతాల్లోని మహిళల కోసం తెచ్చిన ఫీడర్ అంబులెన్సులు నిలిపేశారు. గిరిజన గర్భిణీల వసతి గృహాలను నిర్వీర్యం చేసాడు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు నాశనం చేశారు. దిశ పేరుతో డ్రామా తప్ప జగన్ పాలనలో ఆడ బిడ్డకు రక్షణగా నిలిచే రక్షణ వ్యవస్థ ఎక్కడుంది? వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తెచ్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుం టోంది. జగన్ హయాంలో గడిచిన ఐదేళ్లలో సున్నా వడ్డీ రుణాల పరిమితి రూ. 3లక్షలు కాగా చంద్ర బాబు ప్రభుత్వం దాన్ని రూ.5 లక్షలకు పెంచింది. ఇందుకోసం 2024-25 బడ్జెట్ లోనే సున్నా వడ్డీ పథకానికి రూ. 1,250 కోట్లు కేటాయించారు. అర్బన్‌లో అమలుకు రూ.300 కోట్లు, రూరల్ ప్రాంతాల్లో అమలుకు రూ. 950 కోట్లు ప్రతిపాదించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్వాక్రాలోని ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఒక్కో సభ్యురాలికి రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకూ వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ వడ్డీ రాయితీ రుణాలను ప్రభుత్వం త్వరలో రూ. 10 లక్షలకు పెంచనుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేలా కూటమి ప్రభుత్వం పెట్టుబడి రాయితీని 35% నుంచి 45% కు పెంచింది. ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అంగన్వాడీలు, ఆశా వర్కర్లు ఎన్నాళ్లగానో ఎదురు చూస్తున్న గ్రాట్యుటీ చెల్లింపులకు శ్రీకారం చుట్టింది. అంగన్వాడీల గ్రాట్యుటీ చెల్లింపుల కోసం బడ్జెట్ లో 60 కోట్లు కేటాయించిందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని చెప్పారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 |
| ఎం.ఏడుకొండలు సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | వి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |

| | | | | |
|---|---|---|---|---|
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |